నగరంలోని కోతిరాంపూర్‌లో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలికేందుకు వేచి ఉన్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కార్పొరేటర్లు, పార్టీశ్రేణులు

వీణవంక నుంచి వెళ్తున్న కేసీఆర్ బస్సు యాత్రపై పూల వర్షం కురిపిస్తున్న ప్రజలు

ఉప్పొంగిన అభిమానం

- వీణవంక నుంచి జగిత్యాల రోడ్‌కు బస్సుయాత్రగా వెళ్లిన బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్
- అడుగడుగునా ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

కార్పొరేషన్/తెలంగాణచౌక్/కమాన్‌చౌరస్తా/ముకరంపుర/మానకొండూర్/రూరల్/శంకరపట్నం, మే 5: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాలలో ఆదివారం నిర్వహించిన రోడ్ షోకు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ వీణవంక నుంచి బస్సులో వెళ్లారు. కాగా, వీణవంక నుంచి జగిత్యాల వరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. మంగళహారతి పట్టి, పూలు చల్లి కేసీఆర్‌కు జేజేలు పలికారు. కాగా, నగరంలోని కోతిరాంపూర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కమాన్‌చౌరస్తా, తెలంగాణ చౌక్, అంబేద్కర్‌చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూలు చల్లి స్వాగతం పలికారు. వీరందరికీ కేసీఆర్ బస్సులోంచే అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు భావన, ఐలేందర్, గుగ్గిళ్ల జయశ్రీ, గందె మాధవి, తోట రాములు, వాల రమణారావు, రాజేందర్‌రావు, ఎదుర్ల రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు పొన్నం అనిల్, మహేశ్, రమణ పాల్గొన్నారు. మానకొండూర్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు, జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, ఊటూర్ పీఏసీఎస్ అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి, నాయకులు గుర్రం కిరణ్‌గౌడ్, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శంకరపట్నం మీదుగా వెళ్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కేసీఆర్‌పై పూల వర్షం కురిపించారు. బస్సులోంచి కేసీఆర్‌తో పాటు కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

శంకరపట్నం: మండల కేంద్రం మీదుగా బస్సులో వెళ్తున్న కేసీఆర్‌పై పూలు చల్లుతున్న ప్రజలు

కరీంనగర్‌లో కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్, పార్టీ శ్రేణులు

కరీంనగర్‌లో మేయర్ సునీల్‌రావు

మానకొండూర్: స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్న జిల్లా అధ్యక్షుడు జీవీఆర్, పార్టీ నాయకులు

కరీంనగర్‌లోని ప్రధాన కూరగాయల మార్కెట్‌లో ఓటు అభ్యర్థిస్తున్న మాజీ మేయర్ రవీందర్‌సింగ్

హుజూరాబాద్‌టౌన్: 13వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ జీవితానరేశ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



చిగురుమామిడి: ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ వినీతాశ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

జోరుగా గులాబీ శ్రేణుల ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

నగరంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ సతీమణి మాధవి, ఎమ్మెల్యే గంగుల సతీమణి రజిత, తదితరులు

గంగాధర: సర్వారెడ్డిపల్లిలో..

శంకరపట్నం/చిగురుమామిడి/గంగాధర/హుజూరాబాద్‌టౌన్/ సైదాపూర్/ కార్పొరేషన్/ కరీంనగర్‌రూరల్/ మానకొండూర్ రూరల్, మే 5: జిల్లా వ్యాప్తంగా ఆదివారం కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. కాగా, నగరంలోని 59వ డివిజన్‌లో బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి మాధవి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సతీమణి రజిత ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గందె మాధవి-మహేశ్, బీఆర్ఎస్ నాయకులు కర్రె పావని, రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రధాన కూరగాయల మార్కెట్‌లో మాజీ మేయర్ రవీందర్‌సింగ్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవీంద్రాచారి, ముప్పు చంద్రయ్య, మురహరి కొమురయ్య, మొలుగు తిరుపతి, మహేశ్, నితీశ్, పురాణం రాజు, సాయిచరణ్, మార్కండేయ, ఎండీ ఇసాక్, ఎండీ ఇమ్రాన్, రవీందర్‌రావు, కొలిపాక అజయ్, హరిబాబు, భూపతిరాజ్, రేణుక, కిషన్‌రెడ్డి, రాజేందర్, అన్నయ్యలింగం, వేణు, శ్రీకాంత్, రమేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. సైదాపూర్ మండలంలో ఎంపీపీ సారబుద్ల ప్రభాకర్‌రెడ్డి, వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సోమారపు రాజయ్య, చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తాటిపల్లి యుగేంధర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి హరీశ్‌రావు, నాయకుడు పైడిపల్లి రవీందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లిలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, కొత్తకొండ శ్రవణ్, తుల భాస్కర్ రావు, జయంత్ తదితరులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలంలో జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చిగురుమామిడిలో ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, గ్రామాధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్, నాయకులు తదితరులున్నారు. గంగాధర మండలంలో తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలో కౌన్సిలర్లు కొండ్ర జీవిత-నరేశ్, తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్, బల్దియా వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, వార్డు అధ్యక్షుడు రామగిరి కృష్ణ, యణ, వెంకటేశ్వర్లు, గోపాల్‌పూర్‌లో నారాయణ, మల్లారెడ్డి, నర్సయ్య, రమేశ్, మొగ్దుంపూర్‌లో జక్కం నర్సయ్య, అంజిరెడ్డి, రమేశ్‌గౌడ్, లచ్చయ్య, దుర్శేడ్‌లో సంపత్‌రావు, రాజ్‌కమల్, మహేశ్, గట్టయ్య, కరుణాకర్, మహేశ్, గంగయ్య, తిరుపతి, కుమార్, శ్రీనివాస్, నగునూర్‌లో వినయ్, శ్రీధర్, రవితేజ, కిషన్, చేగుర్తిలో అంజయ్య, రాజయ్య, లక్ష్మీనారాయణ, కొమురయ్య, మోహన్, చెర్లభూత్కూర్‌లో రమణారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, తిరుపతి గౌడ్, అనంతరెడ్డి, తిరుపతి, ఎలబోతారంలో కొమురయ్య, లింగారెడ్డి, లక్ష్మారెడ్డి, సుదర్శన్ రెడ్డి, దుబ్బపల్లిలో రమేశ్, రంగారెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు. మానకొండూర్ మండలంలో మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మల్లయ్య చారి, సంపత్, శ్రీనివాస్, సంపత్, బ్రహ్మారెడ్డి, సాగర్ గౌడ్, మల్లేశం, మల్లికార్జున్ గౌడ్, శివ, వెంకట రెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: ఆముదాలపల్లిలో ప్రచారం చేస్తున్న పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

మాజీ సర్పంచులు లక్ష్మి-ఐలయ్య, శ్రీనివాస్, పరశురాములు, ఎల్లాగౌడ్, చలమయ్య, మల్లేశం, నర్సింగ్, ఎల్లయ్య, నారా

సైదాపూర్: ఎక్లాస్‌పూర్‌లో..

కరీంనగర్‌రూరల్: దుర్శేడ్ గ్రామంలో..

మానకొండూర్‌రూరల్: ముంజంపల్లిలో..

బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం

వీణవంక, మే 5: వీణవంక మండల కేంద్రంలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాసానికి శనివారం రాత్రి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేరుకోగా మహిళలు మంగళహారతులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆదివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసంలో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయగా పార్టీ అధినేత కేసీఆర్ హాజరయ్యారు. వేదికపైకి కేసీఆర్ వస్తుండగా జై కేసీఆర్, జై తెలంగాణ నినాదాలతో ఒక్కసారిగా హోరెత్తింది. సభా ప్రాంగణం లోపల, బయట ప్రజల సౌకర్యార్థం భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. భారీ కూలర్లు ఏర్పాటు చేసి, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ సాధన కోసం చేసిన కృషి, అనంతరం రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలను కళ్లకు కట్టినట్టు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పాటల ద్వారా వివరించారు. కేసీఆర్ మాట్లాడుతున్నంత సేపు ప్రజలు శ్రద్ధగా వింటూ చప్పట్లు కొడుతూ, విజిల్ వేశారు. ప్రసంగం మధ్యలో హుజూరాబాద్ యువ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పేరు చెప్పగానే యువకులు, పెద్దలు, మహిళలు కేరింతలు కొడుతూ మద్దతు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నివాసం నుంచి బస్టాండ్ వరకు 200 మంది డప్పు, ఒగ్గుడోలు కళాకారులు, మహారాష్ట్ర బ్యాండ్, డీజే పాటలతో యువకులు, మహిళలు నృత్యం చేస్తూ, దారి పొడవునా పూలు చల్లుతూ ఘనంగా వీడ్కోలు పలికారు. బస్సులోంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజలకు అభివాదం చేశారు. దారి పొడవునా, భవనాలపై నుంచి కేసీఆర్‌ను ఫొటోలు తీస్తూ ఆనందంతో ఉప్పొంగిపోయారు. గులాబీ రంగు, పూలవర్షం, ప్రజలతో ప్రధాన రహదారి కిక్కిరిసిపోయింది.

ఆత్మీయ సమ్మేళనం సైడ్ లైట్స్

- తెలంగాణ తొలి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వేదికపై వస్తుండగా విజిల్, చప్పట్లతో దద్దరిల్లిన ఆత్మీయ సమ్మేళన ప్రాంగణం.
- 20 వేల మందితో హోరెత్తిన ఆత్మీయ సమ్మేళనం.
- భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు
- పాటలతో దుమ్మురేపిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్.
- యువ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పేరు చెప్పగానే కేరింతలు కొట్టిన జనం
- 200 మంది డోలు, డప్పు, మహారాష్ట్ర బ్యాండ్ కళాకారులు, 50 మంది మహిళలు నెత్తిన బోనాలు, ఆటపాటలతో ఘనంగా వీడ్కోలు.
- దారి పొడవునా మహిళలు పూలు జల్లుతుండగా బస్సులోంచి ప్రజలకు అభివాదం తెలిపిన కేసీఆర్.
- భవనాలపై నుంచి, దారి పొడవునా కేసీఆర్‌ను ఆసక్తిగా చూస్తూ, ఫొటోలు తీసుకున్న ప్రజలు.

బీఆర్ఎస్ వెంటే ప్రజలు

- కాంగ్రెస్ అబద్ధపు హామీలను నమ్మి మోసపోవద్దు
- దళితుల పట్ల ఆ పార్టీకి గౌరవం లేదు
- వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పక్కన వినోద్‌కుమార్ కోడలు హర్షిణి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్, తదితరులు

తిమ్మాపూర్, మే 5: బీఆర్ఎస్ వెంటే ప్రజలంతా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ఇచ్చే అబద్ధపు హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఏ గ్రామానికి పోయినా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధే కనిపిస్తున్నదని, కాంగ్రెస్ హయాంలో ప్రగతి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలతో ప్రజలు ఇప్పటికే మోసపోయి ఆగమవుతున్నారని, మళ్లీ ఆగం కావద్దన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం వినోద్‌కుమార్‌తోనే అభివృద్ధి చెందిందని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడి నిధులు తీసుకువస్తారని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరికి తెలియదని, పేదవాడిని అంటున్న బండి సంజయ్ ఇంట్లో రూ.పది లక్షల విలువైన సుసూ అనే చైనా కుక్క ఎలా ఉందని ప్రశ్నించారు.? బండి సంజయ్ నియోజకవర్గానికి చేసిందేమీలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన కరువు గురించి సంజయ్ ఎందుకు మాట్లాడడం లేదన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలకు విసుగొచ్చిందని గుర్తించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు దేవుళ్ల మీద ఒట్టు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి దళితుల పట్ల గౌరవం లేదన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు ప్రకాశ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఇప్పటి వరకు నోరు విప్పడం లేదన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లికి వసూళ్ల తప్ప, అభివృద్ధి విషయంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. క్యాంప్ ఆఫీసులో పాలన.. గుండ్లపల్లిలో వసూళ్ల పర్వం కొనసాగుతున్నదని విమర్శించారు. కారు గుర్తుకు ఓటు వేసి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. వినోద్‌కుమార్ కోడలు డాక్టర్ హర్షిణి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించి నిధులు తీసుకురావాలంటే వినోద్‌కుమార్‌ను గెలిపించుకోవాలన్నారు. స్మార్ట్ సిటీ, హైవేలను తీసుకువచ్చి కరీంనగర్ పేరును అభివృద్ధి పథాన నిలబెట్టారని పేర్కొన్నారు. వినోద్‌కుమార్‌కు కుటుంబం కంటే ప్రజలే ముఖ్యమని, అలాంటి నాయకుడిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు, మండలాధ్యక్షుడు రావుల రమేశ్, జడ్పీటీసీ ఇనుకొండ శైలజ-జితేందర్ రెడ్డి, నాయకులు నాగరాజు, దేవేందర్ రెడ్డి, ఏకానందం, అనిల్, సదిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సభకు హాజరైన ప్రజలు

ఘన సత్కారం

చిగురుమామిడి, మే 5: మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో గీత కార్మిక సంఘం అధ్యక్షుడు ముంజ వెంకన్నను కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ల పల్లి తిరుపతి గౌడ్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండలాధ్యక్షుడు బండారుపల్లి చంద్రయ్య, యూత్ అధ్యక్షుడు ముంజ ప్రకాశ్ ఆదివారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు లింగమూర్తి, రాజ్‌కుమార్, గౌడ కుల స్తులు తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీని గద్దె దించాలి'

చిగురుమామిడి, మే 5: భారత రాజ్యాంగాన్ని మార్చే బీజేపీని గద్దె దించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బీసీ సంఘాల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు రాజ్‌కుమార్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ నేత, మహిళా అధ్యక్షురాలు శిరీష, సామాజిక ఉద్యమకారుడు కొమురయ్య, నాయకులు శ్రీనివాస్, విష్ణుమాచారి, వేణుగోపాల్ గౌడ్, ప్రశాంత్, సతీశ్, తిరుపతి, వంశీకృష్ణ, శ్రీనివాస్, దేవేందర్, శివాంజనేయులు, కనకయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి జైల్లో ఉన్నట్టు భ్రమపడుతున్న రేవంత్‌రెడ్డి

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప

విద్యానగర్, మే 5: సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికీ చర్లపల్లి జైల్లోనే ఉన్నట్లు భ్రమపడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప పేర్కొన్నారు. నగరంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆర్ ఆర్ ట్యాక్స్ బయటపడే రోజు త్వరలోనే ఉందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక గాడిద గుడ్డు అంటూ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ప్రజాప్రతినిధుల అకౌంట్‌లో డైరెక్ట్‌గా కాంగ్రెస్ మంత్రి ఆదేశాలతో డబ్బులు జమ చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో బీజేపీపై తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌పై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెలిచాల రాజేందర్‌పై టూ టౌన్‌లో కేసు నమోదైనట్లు పేర్కొన్నారు. బీజేపీ నాయకులు మధుకర్, లోకేశ్, తదితరులు పాల్గొన్నారు.

వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో హాల్ టికెట్ నంబరు చూసుకుంటున్న విద్యార్థులు

ప్రశాంతంగా 'నీట్'

తిమ్మాపూర్, మే 5: ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సుల్లో ప్రవేశానికి జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన నీట్ ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో ఐదు సెంటర్లు ఏర్పాటు చేయగా, జిల్లా కేంద్రంలో వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల, ఉమెన్స్ కాలేజీ, వివేకానంద పాఠశాల, తిమ్మాపూర్‌లో వాగేశ్వరి, శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలల్లో పరీక్ష నిర్వహించారు. 3540 మంది విద్యార్థులకు గానూ 3466 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభం కాగా, విద్యార్థులను ఉదయం 11 గంటల నుంచే సెంటర్‌లోకి అనుమతించారు. ఆయా కేంద్రాలను సిటీ కో-ఆర్డినేటర్ డాక్టర్ లలితాకుమారి పర్యవేక్షించారు.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE AT MANTHANI
E.P. No. 03 of 2023
In
(O.S 1 of 2008)

Between:
Kakkerala Ramesh, S/o Muthaiah, 40 yrs, Occ: Agriculture, R/o Lakkepur village of Manthani Mandal, Dist: Karimnagar, Present at Manthani.
Decree Holder
Vs
Chandrupatla Ram Ranga Reddy, S/o Surya Reddy, 70 yrs, Occ: Retd. Employee, R/o H.No. 7-1-449, Mankamma Thota, Near Yashoda Hospital, Karimnagar.
Judgment Debtor
To,
Chandrupatla Ram Ranga Reddy, S/o Surya Reddy, 70 yrs, Occ: Retd. Employee, R/o H.No. 7-1-449, Mankamma Thota, Near Yashoda Hospital, Karimnagar.
...Judgment Debtor

NOTICE

Whereas the above named DHr have filed the above E.P for specific performance in execution of judgment and decree passed in O.S no. 1 of 2008 in respect of property i.e in respect of the house site plot adm about 1 1/2 gts situated adjacent to the house no. 5-58/2 at Market Street, Manthani against you. The said case is posted on 06.06.2024 your appearance at 10.30 A.M before the said court.

Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided exparte against you.

" By Order of the Court "

Sd/- **KVLN Hari Babu & B. ANJANEYULU,** Advocate
Manthani. Cell: 9014222255

అభివృద్ధిని విస్మరించిన 'బండి'

హుజూరాబాద్‌టౌన్, మే 5: ఎంపీగా బండి సంజయ్ ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. హుజూరాబాద్ పట్టణంలో ఆదివారం రాత్రి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాజేందర్‌రావు తరపున స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని పేర్కొన్నారు. బండి సంజయ్ దేవుడి పేరుతో ఓట్లు అడుగుతున్నాడని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్‌రావు, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్, నాయకులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

రాంనగర్, మే 5: లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రాంనగర్, మే 5: గంగాధర మండలం చర్లపల్లికి చెందిన దయ్యాల మనోహర్ (23) పని నిమిత్తం శనివారం బైక్‌పై చొప్పదండికి వెళ్లాడు. రాత్రి 10 గంటలకు తిరిగి వస్తుండగా కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లి సమీపంలో ఆగి ఉన్న తవేరా వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన మనోహర్ దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మనోహర్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ ప్రదీప్ కుమార్ తెలిపారు.

లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో జడ్జి పూజలు

గంగాధర, మే 5 : కోట్లనర్సింహులపల్లిలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆదివారం న్యాయమూర్తి ప్రతిమ ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ తోట మల్లారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుస్నాబాద్/కరీంనగర్ రూరల్, మే 5: నగరంలోని రామకృష్ణ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ 1989-90 పదో తరగతి బ్యాచ్, మేడిపల్లి మండలం కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల 1998- 99 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కరీంనగర్‌లోని ఫంక్షన్ హాళ్లలో వేర్వేరుగా నిర్వహించారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 2001-02 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయా పాఠశాలల గురువులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఆరోపణలు

రాంనగర్ మే 5: ఎన్నికల్లో ఓటమి భయంతోనే కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ తమపై ఆరోపణలు చేస్తున్నారని ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు విమర్శించారు. నగరంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. తాము డబ్బులకు అమ్ముడుపోయి కాంగ్రెస్‌లో చేరినట్టు బండి సంజయ్ ఆరోపించడాన్ని ఖండించారు. సమావేశంలో కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, నేతికుంట యాదయ్య, భూమా గౌడ్, ఆకుల నర్సయ్య, కోల ప్రశాంత్, పిట్టల శ్రీనివాస్, నాయకులు మెండి చంద్రశేఖర్, కాశెట్టి శ్రీనివాస్, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, సుజిత్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల అధికారికి ఫిర్యాదు

విద్యానగర్, మే 5: రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటర్వ్యూలలో, ప్రచార సభల్లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌పై అనుచిత వ్యాఖ